09ATP27_09ATP27.qxd 10-02-2026 AM 12:10 Page 1



# బూదగవిలో వెలసిన రామలింగేశ్వరస్వామికు అన్నాభిషేకం

- మాఘమాసం 3వ సోమవారం సందర్భంగా విశేష పూజలు

ఉరవకొండ, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త



మండల పరిధిలోని బూదగవి గ్రామంలో వెలసిన రామలింగేశ్వర స్వామికు స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం మాఘమాసం అష్టమి సోమవారం అన్నాభిషేకం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకలు బసవరాజుస్వామి ఆధ్వర్యంలో ఉదయం స్వామివారికి సుప్రభాత సేవ మోదలు వివిధ విశేష ద్రవ్యాలతో అభిషేకం అనంతరం అన్నాభిషేకం నిర్వహించారు. శివ మాలదారులు, గ్రామ ప్రజలు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేయించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ ఛైర్మెన్ చత్రగుడి చిరంజీవి, కమిటీ సభ్యులు మహేంద్రగౌడ్, చత్రగుడి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సద్గురు సేవాలాల్ మహరాజ్ బోధనలను విస్తృత ప్రచారం చేయాలి

- జయంతోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించిన ఎస్ఐ పి.జనార్ధననాయుడు

ఉరవకొండ, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త



సేవాలాల్ మహరాజ్ జయంతోత్సవాల పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎస్ఐ పి.జనార్ధననాయుడు, గిరిజన నాయకులు

బంజారాల ఆరాధ్య దైవం సద్గురు సేవాలాల్ మహరాజ్ బోధనలను విస్తృత ప్రచారం చేసి ప్రజలను జాగృతం చేయాలని ఉరవకొండ యుపీఎస్ ఎస్ఐ పి.జనార్ధననాయుడు అన్నారు. పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌వద్ద ఆయన బంజారా సంఘం ప్రతినిధులతో కలిసి ఈనెల 13, 14, 16 తేదీల్లో సేవాలాల్ మహరాజ్ జన్మస్థలమైన గుత్తి మండలం చెర్లోపల్లి సమీపంలోని సేవాగడ్‌లో జరిగే సద్గురు సేవాలాల్ మహరాజ్ 287వ జయంతోత్సవాల వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా సేవాలాల్ జయంతోత్సవాల ప్రచార కమిటీ కన్వీనర్ ఎస్.కె. సుబ్రమణ్యం నాయక్ మాట్లాడుతూ జయంతోత్సవాలు 3 రోజులపాటు అత్యంత వైభవంగా జరుగనున్నాయన్నారు. సేవాలాల్ జయంతిను జాతీయ సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. జయంతి ఉత్సవాలకు 100 కోట్ల రూపాయలు కేటాయించాలని, మహారాష్ట్రలోని పొరగడ్‌లో 750 కోట్లతో నంగారా భవన్‌ను బంజారాల సాంస్కృతిక మ్యూజియం ఏర్పాటు చేశారని అదే తరహాలో సేవాగడ్‌లో మ్యూజియం ఏర్పాటు చేయాలని కోరారు. ఫిబ్రవరి 15న సేవాగడ్‌కు కేంద్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి జ్యూయల్‌వరం హాజరవుతారన్నారు. ఆయనతోపాటు ఉత్సవాల్లో కేంద్ర సహాయ మంత్రి వి.కె.దుర్గాదాస్, రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, బీసీ, సంక్షేమశాఖ మంత్రి సవిత, శిశు సంక్షేమ, గిరిజన శాఖ మంత్రి సంధ్యారాణి, మహారాష్ట్ర మంత్రి సంజీవ్ రాథోడ్‌లతోపాటు వివిధ రాష్ట్రాల మంత్రులు, బంజారా ప్రతినిధులు హాజరవుతారన్నారు. పోస్టర్ల విడుదల కార్యక్రమంలో ఏఎస్ఐ రమావత్ రాముడునాయక్, సంఖ్యా నాయక్, ప్రసాద్ నాయక్ వెంకటేష్ నాయక్, నారాయణస్వామి నాయక్, తొలిషా నాయక్, కమల్‌సింగ్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

# రెండు ద్విచక్రవాహనాలు ఢీకొని ముగ్గురికి తీవ్ర గాయాలు

- కోనాపురం గ్రామంవద్ద 42వ నంబర్ జాతీయ రహదారిలో ఘటన

ఉరవకొండ, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త





తీవ్రంగా గాయపడిన సుంకన్న, శివ



గాయపడిన సాయి

మండల పరిధిలోని కోనాపురం గ్రామంవద్ద అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారిలో సోమవారం ఉదయం జరిగిన ప్రమాదంలో రెండు ద్విచక్రవాహనాలు ఢీకొనగా వాటిపై ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. బాధితుల ద్వారా తెలిసిన మేరకు వివరాల్లోకి వెళితే...కూడేరు మండలం జల్లిపల్లి గ్రామానికి చెందిన యువకులు శివ, సాయి కర్నాటకలోని చేళ్ళగుర్కి ఎర్రితాత స్వామి ఆలయానికి వెళ్లి స్వామివారిని దర్శించుకొని తిరిగి తమ ద్విచక్రవాహనంలో స్వగ్రామానికి బయలుదేరారు. ఈక్రమంలోనే ఉరవకొండ మండల పరిధిలోని మోపిడి గ్రామానికి చెందిన సుంకన్న తన సూపర్ ఎక్సేల్ ద్విచక్రవాహనంలో పొలానికి వెళుతుండగా కొనాపురం గ్రామంవద్ద రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్నాయి. దీంతో ముగ్గురూ తీవ్రంగా గాయపడగా 108 అంబులెన్స్ బాధితులను ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించింది. ఇక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం వైద్యుల సూచనల మేరకు తీవ్రంగా గాయపడిన సుంకన్న, శివను మెరుగైన చికిత్సకై జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. పోలీసులు ఘటనపై ఆరా తీస్తున్నారు.

# గర్భవతులు నిత్యం పోషక విలువలతో కూడిన ఆహారం భుజించాలి

- ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్‌లో వైద్యాధికారి వెంకటేష్‌నాయక్

ఉరవకొండ, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త



కార్యక్రమంలో మాట్లాడుతున్న సీహెచ్‌వో నాగరంగయ్య. చిత్రంలో వైద్యాధికారి వెంకటేష్‌నాయక్ తదితరులు

గర్భవతులు నిత్యం పోషక విలువలతో కూడిన ఆహారం భుజించాలని వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ నాయక్ సూచించారు. మండల పరిధిలోని రాకెట్ల గ్రామంలోని పీహెచ్‌సీలో సోమవారం ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం నిర్వహించి 35 మంది హైరిస్క్ గర్భవతులకు బరువు, రక్తపోటు, రక్తపరీక్షలు నిర్వహించి ఆరోగ్య సూచనలందించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటేష్ నాయక్ మాట్లాడుతూ గర్భిణీలు ఎక్కువ మంది రక్తహీనతతో బాధ పడుతున్నారని వారు ఆకుకూరలు, కూరగాయలు భోజనంలో అధికంగా ఉండేలా చూసుకోవాలన్నారు. సీహెచ్‌వో నాగరంగయ్య, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ షఫీ మాట్లాడుతూ గర్భిణీ మహిళలు నిత్యం వ్యక్తిగత శుభ్రత పాటిస్తూ క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు శేఖర్, స్వర్ణలత, స్టాఫ్ నర్సు జీనతున్నీసా, ఫార్మసీ ఆఫీసర్ మంగమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ విజయప్రసాద్, సీహెచ్‌వోలు భవాని, నాగస్వరూప, భారతి, రూప, ఏఎన్ఎం ఆశాజ్యోతి, భవ్య, ఇందిరా, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

**గర్భవతులకు ఉచిత భోజన సదుపాయం:**

ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమానికి వచ్చిన గర్భవతులకు గ్రామ మాజీ సర్పంచ్ ముత్తలూరు అశోక్‌కుమార్ వదిన ముత్తలూరు భరతలక్ష్మి కుమార్తెలు స్వరాజ్యలక్ష్మి, పద్మవాణి, కొడుకు సత్యనారాయణ తమ తండ్రి దివంగత డాక్టర్ ముత్తలూరి ఓబన్న జ్ఞాపకార్థం ఉచిత భోజన సదుపాయం కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటేష్‌నాయక్, నాయకులు నాగరాజు, ఓంప్రకాష్, వెంకటనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# పీఆర్సీ కమీషన్ ఛైర్మెన్‌ను నియమించి 29శాతం ఐఆర్ వెంటనే ప్రకటించాలి

- ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు పోస్టుకార్డులు పంపిన యుటీఎఫ్

ఉరవకొండ, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు పంపుతున్న పోస్టుకార్డులను చూపుతున్న ఏపీ యుటీఎఫ్ నాయకులు

పీఆర్సీ కమీషన్ ఛైర్మెన్‌ను నియమించి 29శాతం ఐఆర్‌ను వెంటనే ప్రకటించి వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (ఏపీ యుటీఎఫ్) సోమవారం ఉరవకొండ నుండి పోస్టుకార్డులు పంపింది. ఫెడరేషన్ రాష్ట్రశాఖ పిలుపు మేరకు ఫెడరేషన్ జిల్లా సహాధ్యక్షులు రామప్పచౌదరి, కార్యదర్శి శేఖర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు వివిధ డిమాండ్లు, సమస్యలను పొందుపరుస్తూ పోస్టుకార్డులు పంపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 11వ పీఆర్సీలో జరిగిన ఆర్థికపరమైన నష్టానికి ఇప్పుడు న్యాయం జరుగుతుందని ప్రతి ఒక్కరూ ఆశించారని అయితే 2023 జూలై 1 నుండి అమలు కావలసిన పీఆర్సీ కమీషన్‌ను ఇంత వరకు నియమించలేదన్నారు. ఉద్యోగులకు బకాయిలు చెల్లిస్తున్నప్పటికీ చెల్లించవలసిన బకాయిలు పేరుకుపోతున్నాయన్నారు. దీనివల్ల ఉద్యోగులు ఆర్థికంగా తీవ్ర నష్టానికి గురి అవుతున్నారన్నారు. ఉద్యోగుల, పెన్షనర్ల బకాయిల చెల్లింపుకు రూట్ మ్యాప్ ప్రకటించాలని, సీపీఎస్ రద్దు చేసి, మెమో 57 ప్రకారం 2004కు ముందు నియామక ప్రక్రియ పూర్తి అయిన వారికి పాత పెన్షన్ అమలు చేయాలన్నారు. హెల్త్ కార్డులు, మెడికల్ బిల్లులు, సమస్యలు వెంటనే పరిష్కరించాలని, రానున్న బడ్జెట్ సమావేశాలలో సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా ఆడిట్ మెంబర్ బండయ్య, మండలప్రధానకార్యదర్శి ప్రసన్నకుమార్, నాయకులు లక్ష్మినారాయణ, శ్రీనివాసులు, మధుబాబు, నాగరాజు, ఎర్రిస్వామి, విశ్వనాథ్, వేణుగోపాల్, శివ, శ్రీనివాసులు, శాలెం తదితరులు పాల్గొన్నారు.

# 12న ఉరవకొండ మేజర్ పంచాయతీ సాధారణ సమావేశం

-పంచాయతీ అభివృద్ధి అధికారి షేక్ మహమ్మద్ రఫీ

ఉరవకొండ, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ సాధారణ సమావేశం ఈనెల 12వ తేదీన గురువారం ఉదయం 11 గంటలకు పంచాయతీ కార్యాలయంలో జరుగుతుందని పంచాయతీ అభివృద్ధి అధికారి షేక్ మహమ్మద్ రఫీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సర్పంచ్ మీనుగ లలిత అధ్యక్షతన జరిగే సమావేశానికి వార్డు సభ్యులందరూ హాజరు కావాలని కోరారు.

# 12న దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

- పోస్టర్లను విడుదల చేసిన సీపీఎం, అనుబంధ సంఘాలు



మహాత్మా గాంధీ విగ్రహం ముందు దేశవ్యాప్త సమ్మెను పోస్టర్లను విడుదల చేస్తున్న సీపీఎం నాయకులు

ఉరవకొండ, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

అమెరికా, యూరప్‌లతో భారత ప్రభుత్వం కుదుర్చుకున్న ఏకపక్ష ఫ్రీ ట్రేడ్ ఒప్పందానికి నిరసనగా ఈనెల 12వ తేదీన జరిగే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎన్.మధుసూదన్‌నాయుడు, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కృష్ణమూర్తి, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎ.రంగారెడ్డి, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జి.విరుపాక్షి పిలుపునిచ్చారు. పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందుగల జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం ముందు వారు సోమవారం సమ్మె పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమెరికాకు లొంగిపోయి ఏకపక్షంగా అమెరికాతో ఫ్రీ ట్రేడ్ ఒప్పందం చేసుకుందన్నారు. ఈ ఒప్పందం అమలైతే అమెరికా నుండి మొక్కజొన్న, పత్తి, సోయాబీన్ తదితర పంటలు, పాలు, పాల పదార్థాలు ఎటువంటి దిగుమతి సుంకాలు లేకుండా పెద్దఎత్తున మన దేశంలోకి దిగుమతి అవుతాయన్నారు. సీ2 ప్లస్ 50శాతం ప్రకారం పంటల మద్దతు ధరల చట్టం చేయాలని, విత్తన విద్యుత్ చట్టాలు అమలయ్యేలా, అన్నదాత సుఖీభవ, నూతన కౌలు చట్టాన్ని అమలు చేయాలని, పంట రుణాలు ఇవ్వాలన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 2005ను పునరుద్ధరించాలని, 200 రోజులకు పనిపెంచి కూలీ600 రూపాయలకుపెంచి అమలు చేయాలన్నారు. కార్మికులను బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని, బలవంతపు భూసేకరణ ఆపాలని 2013 భూ సేకరణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు సిద్దప్ప, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మురళి, విడపనకల్లు మండల నాయకులు తిమ్మయ్య, వజ్రకరూరు మండల నాయకులు గౌరయ్య, సంజప్ప, హమాలీ యూనియన్ నాయకులు గోవిందు, నాగేంద్ర, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రణభేరి 2.0ని జయప్రదం చేయండి



రణబేరి 2.0ని జయప్రదం చేయాలంటున్న యూటీఎఫ్ రాష్ట్రకార్యదర్శి,నాయకులు

ధర్మవరంటౌన్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

పీఆర్సీ ఇతర ఆర్థిక డిమాండ్లపై యూటీఎఫ్ ఆధ్వర్యంలో తలపెట్టిన రణభేరి 2.0ని జయప్రదం చేయాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయచంద్రారెడ్డి,జిల్లా ప్రధానకార్యదర్శి రామకృష్ణనాయక్ పిలుపు నిచ్చారు.యూటీఎఫ్ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు సోమవారం స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నతపాఠశాలలో పీఆర్సీ సాధనకై ఈనెల 17న చలో విజయవాడ సన్నాహ కార్యక్రమంలో భాగంగా మంగళవారం నుండి రాష్ట్రవ్యాప్తంగా చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి చేపట్టే రణబేరి 2.0 కార్యక్రమాన్ని ప్రారంబిస్తున్నామన్నారు.పశ్చిమ రాయలసీమ జిల్లాలో కర్నూల్ లో రణబేరి ప్రారంబవుతుందని, అదేవిధంగా సత్యసాయిజిల్లాలో ఈనెల 12న కూడా కొనసాగుతుందన్నారు.ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా డిమాండ్లపై మంత్రులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు ప్రాతినిత్యం చేసినట్టు తెలిపారు. అదేవిధంగా సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి పోస్టుకార్డు ఉద్యమం ద్వారా తీసుకెళ్లామన్నారు. 17న చలో విజయవాడ సమస్యలను ఈనెల 15లోగా పరిష్కరించకపోతే కార్యక్రమాన్ని తలపెట్టామన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లాకార్యదర్శి అమర్ నారాయణరెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ మేరివరకుమారి, జిల్లాకార్యదర్శి నాగేంద్రమ్మ, జిల్లానాయకురాలు రవీజాబీ, పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు జింకాహరికృష్ణ, రామాంజినేయులు, నాయకులు లక్ష్మయ్య, రాంప్రసాద్, సాయిగణేశ్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ధర్మవరంటౌన్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త



సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న పోలీసులు

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులు ప్రజలకు అవగాహన కల్పించారు. సోమవారం పట్టణంలోని శాంతినగర్‌లో మీభద్ర తమీకు రక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళల భద్రతకోసం ప్రభుత్వం అమలు చేస్తున్న భద్రతా చర్యలు, అత్యవసర పరిస్థితుల్లో పోలీసులను ఎలా స్పందించాలని, సైబర్ నేరాల నుంచి ఎలా జాగ్రత్త పడాలని అన్న విషయాలను అవగాహన కల్పించారు. అలాగేమహిళలు, యువత ఆప్రమత్తంగా ఉండాలని. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రజలు పోలీసులకు సహకరిస్తేనే నేరాలను నియంత్రించడం సులభమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు టీడీపీ ఇన్చార్జ్ మేకలలోకేశ్, కానిస్టేబుల్ రవీంద్రనాయక్, మహిళా కానిస్టేబుల్ గౌరీ, సచివాలయం మైలా పోలీస్ వాణి,మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# తాహశీల్దార్ ను సన్మానించిన వైసీపీ నేతలు

రొళ్ల ఫిబ్రవరి9 ప్రభాతవార్త:



తాహశిల్దార్‌ను సన్మానిస్తున్న వైసీపీ నేతల దృశ్యం

మండల తహసీల్దార్‌గా చంద్రశేఖర్ ఇటీవల బాధ్యతలు స్వీకరించారు.ఈ మేరకు శనివారం తహసీల్దార్ ను స్థానిక జడ్పిటిసి అనంత రాజ్, గుడిబండ జడ్పిటిసి భూతరాజ్ నాయకులు రంగనాథ్, కలిసి పూలమాలలు శాలువాతో సన్మానించారు. అనంతరం శుభాకాంక్షలు తెలిపారు. రైతుల, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తహసీల్దార్ ను కోరారు. పాలనకు పార్టీ తరపున అన్నివిధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.

# లేబర్ కోడ్స్‌ను తిప్పికొడదాం... దేశవ్యాప్త సమ్మెనుజయప్రదం చేద్దాం...!

ధర్మవరం,ఫిబ్రవరి9,ప్రభాతవార్త



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

లేబర్ కోడ్‌ను తిప్పికొడదాం...దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేద్దామని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అయూబ్ ఖాన్, రైతు సంఘం జిల్లాప్రదాన కార్యదర్శి జంగాలపల్లి పెద్దన్నలు పిలుపునిచ్చారు. దేశవ్యాప్త సమ్మెకు సంబంధించి ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం స్థానిక సీఐటీయూ కార్యాలయం నుండి కళాజ్యోతి, కాలేజ్ సర్కిల్, ఆర్డీసీ బస్టాండ్, సాయిబాబా గుడి వరకు ర్యాలీ నిర్వహించి అక్కడి నుండి తిరిగి అంజుమన్ సర్కిల్ మీదుగా సీఐటీయూ కార్యాలయం వద్దకు చేరుకున్నారు.ఆనంతరం వారు మాట్లాడుతూ. కార్మికుల హక్కులను కాపాడే చట్టాలను రద్దు చేసి కార్మికుల హక్కులను అణచివేసే 4 లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. గ్రామీణ ఉపాధిహామీ కూలీల పొట్టకొట్టే విబిజీరాంజీ పేరుతో తెచ్చిన కొత్తచట్టాన్ని రద్దుచేయాలని, ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని, అఖిలపక్ష ట్రేడ్ యూనియన్ల ఈనెల12న తలపెట్టిన సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా కార్మికులు, కర్షకులు, ఉద్యోగులు, రైతులు పట్టణ ప్రజానీకం దేశవ్యాప్త సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు.ఈర్యాలీలో సీఐటీయూ నాయకులు జేవీరమణ, ఎల్ ఆదినారాయణ, చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎస్చ్ బాషా, రైతుసంఘం మండల కార్యదర్శి శేషంపల్లి మారుతి,మున్సిపల్ కార్మికసంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశ్, చేనేత కార్మికసంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఖాదర్ బాషా, గుంపుహరి, మున్సిపల్ ఇం జనీరింగ్ సెక్షన్‌ఖి కార్మికసంఘం అధ్యక్ష, కార్యదర్శులు బొగ్గునాగరాజు, అనిల్,మున్సిపల్ పారిశుద్యకార్మికసంఘం అధ్యక్ష, కార్యదర్శులు మేకలబాబు, లక్ష్మీఓబులేశు తదితరులు పాల్గొన్నారు.

# అలదపల్లిలో ఇంటి పట్టాల పంపిణీ

అమరాపురం ఫిబ్రవరి 9 ప్రభాతవార్త



ఇంటి పట్టాల పంపిణీ దృశ్యం

మండల పరిధిలో ఆలదపల్లి గ్రామం నందు సోమవారం ఇంటి పట్టాలను స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ పాండు రంగప్ప, టిడిపి పంచాయతీ కన్వీనర్ యంజరప్ప, మాజీ ఎంపీటీసీ నరసింహప్ప, టిడిపి సీనియర్ నాయకులు శివన్న, సిద్ధప్ప, యువ నాయకుడు వద్దే రమేష్, ముత్తరాజు,శివకుమార్, రాజు, మాజీ వార్డ్ మెంబర్ తిప్పేస్వామి, రంగప్ప, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్, టిడిపి కన్వీనర్ లు మాట్లాడుతూ మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, టిడిపి మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలా ఆధ్వర్యంలో 120 మందికి పైగా ఇంటి పట్టాలను ప్రభుత్వం మంజూరు చేసినట్లు వారు పేర్కొన్నారు. అదేవిధంగా ఆలద పల్లి గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టినట్లు వారి వివరించారు

# పూల వ్యాపారి అదృశ్యం...!

భార్య పేరు ఫిర్యాదుపై కేసు నమోదు చేసిన పోలీసులు...!



షేక్ ఖాదర్ భాషా(ఫైల్ ఫోటో)

ధర్మవరం,ఫిబ్రవరి9,ప్రభాతవార్త

పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ ప్రాంతానికి చెందిన షేక్ ఖాదర్ బాషా రెండురోజుల నుంచి కనిపించలేదని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు అదృశ్యం కేసు నమోదు చేసినట్టు వన్ టౌన్ సీఐ నాగేంద్రప్రసాద్ తెలిపారు.ఈనెల 7వ తేదీన షేక్ ఖాదర్ బాషా తన భార్యతోకలిసి ఆరోగ్యం బాగాలేకుంటే స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి వైద్యం నిమిత్తం వచ్చాడు. అయితే భార్యకు చెప్పకుండా బయటకు వెళ్లిపోయాడు. కొద్దిసేపటికి గమనించిన భార్య ఆస్పత్రి మొత్తం వెతికినా కనిపించకపోవడంతో తెలిసిన వారి వద్ద కూడా వెతికినా కనిపించలేదు. దీంతో ఆమె సోమవారం తనభర్త కనిపించలేదని వన్ టౌన్ పోలీసు స్టేషన్లో పిర్యాదు చేసింది. ఈమె ఫిర్యాదు మేరకు షేక్ ఖాదర్ భాషా అదృశ్యం అయినట్లు కేసు నమోదుచేసుకుని గాలిస్తున్నట్లు సీఐతెలిపారు. ఎవరికైన కనిపిస్తే 9440796831, 9866933241 నెంబర్లను సంప్రదించాలన్నారు.

# నాటుసారా విక్రేత అరెస్ట్

గుత్తి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త



నిందితున్ని అరెస్ట్ చేసిన దృశ్యం

మండలంలోని బేతాపల్లి గ్రామంలో సోమవారం సాయంత్రం అర్బన్ సిఐ రామారావు ఆధ్వర్యంలో ఎస్ఐ సురేష్‌బాబు విస్తృతంగా దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా లాలెప్ప అనే వ్యక్తిని అరెస్ట్ చేసి అతని వద్ద నుండి 7 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో ఏఎస్ఐ ఆజాద్, హెడ్ కానిస్టేబుల్ ప్రకాష్, సిబ్బంది పాల్గొన్నారు.

# వైకాపా శ్రేణులు జగన్ కోసం కష్టపడి పార్టీని బలోపేతం చేద్దాం

పరిశీలకుడు వైసీ గోవర్ధన్ రెడ్డి, వైకాపా సంయుక్త కార్యదర్శి వాగేష్, రాష్ట్ర బీసీ విభాగపు ఉపాధ్యక్షుడు హలుకూరు కాంతరాజు



నిద్రగట్టలో పాల్గొన్న ముఖ్య నాయకులు దృశ్యం



అలదపల్లిలో పాల్గొన్న నాయకుల దృశ్యం

అమరాపురం ఫిబ్రవరి 9ప్రభాతవార్త

మండల పరిధిలోని నిద్ర గట్ట గ్రామ పంచాయతీ పరిధి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమీక్ష సమావేశాన్ని సోమవారంఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల వైకాపా పరిశీలకులు న్యాయవాది వైసీ గోవర్ధన్ రెడ్డి, వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎం వాగేష్, రాష్ట్ర బీసీ విభాగపు ఉపాధ్యక్షులు హలుకూరు కాంతరాజులు, పరిశీలకులు శ్రీరాములు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీలో వైకాపా శ్రేణులు సైనికుల పనిచేసి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని మరోసారి ఎంపిక చేసుకోవడానికి శాయాశక్తుల కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అబద్దాలు, మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చి ప్రజలను నిలువునా ముంచెత్తినట్లు వారు పేర్కొన్నారు.గ్రామస్థాయిలో కమిటీలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా భవిష్యత్తులో పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి అవకాశం ఉందన్నారు.అదేవిధంగా ఆలదపల్లి పంచాయతీ కేంద్రంలో వైకాపా పంచాయతీ కన్వీనర్ రవికుమార్ ,సర్పంచ్ ఈరన్న, నియోజకవర్గ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు కృష్ణమూర్తి సమక్షంలో వైకాపా కార్యకర్తల సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఉప్పార్లపల్లి శివన్న, ఎంపీపీ ఈరన్న, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ త్రిలోక్నాథ్ ఎంపీటీసీలు నారాయణ గౌడ్, నిద్ర గట్ట మంజు, జెకె మూర్తి ,ప్రసాద్, ఆటోతిప్పయ్య వీరాపురం సురేష్, స్థానిక నిద్రగట్ట పంచాయతీ నాయకులు నటరాజ్ భీమరాజు,మాజీ వాలంటరీ మంజునాథ్ లు ఆలదపల్లిలో వీరనాగప్ప, శివానంద, ముద్దిరప్ప, రాజప్ప, ముద్లప్ప తదితరులతోపాటు స్థానిక వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య నాయకుల సమక్షంలో వైకాపా గ్రామపంచాయతీ కమిటీలు మరియు అనుబంధ కమిటీలను ఎంపిక చేశారు.

# ప్రభుత్వం ఆదుకోవాలని తాసిల్దార్‌ను కోరిన నిర్వాసితులు..

కొత్తచెరువు ఫిబ్రవరి 9 ప్రభాతవార్త



బాధితులు తాసిల్దార్‌కి వినతిస్తున్న దృశ్యం

శ్రీ సత్యసాయి జిల్లా కొత్తచెరువు మండలం నారేపల్లి పంచాయతీ కదిరెప్ప పల్లి గ్రామంలో ఆదివారం ముస్తూరు చంద్రాయుడు, ముస్తూరు కేశవ చెందిన రెండు పూరే గుడిసెలు పూర్తిగా అగ్నిప్రమాదంలో ఖాళీ బూడిద కావడం జరిగింది బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని సోమవారం కొత్తచెరువు తాసిల్దార్ బాల ఆంజనేయులు కి వినతి పత్రం ద్వారా విన్నవించారు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తాసిల్దార్ వారికి హామీ ఇచ్చారు అనంతరం నారేపల్లి సర్పంచ్ బోయ ప్రకాష్ వైఎస్ఆర్సిపి రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి లాయర్ చంద్రశేఖర్ రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి పాదయాత్ర వాల్మీకి శంకర్ తదితరులు నిర్వాసితులకు 20వేల రూపాయలు వరకు విలువచేసే సామాగ్రి, నిత్యవసర సరుకులు అందజేయడం జరిగింది మీ సహాయమును మరువలేమని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# పసుపు కుటుంబంతో ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు ఆత్మీయ సమావేశం..

మడకశిర టౌన్ ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

మడకశిర నియోజకవర్గంలోని తెలుగుదేశంపార్టీ కుటుంబ సభ్యులతో స్థానిక ఎమ్మెల్యే,జిల్లా అధ్యక్షులు రాజు ఆత్మీయ సమావేశాలు వరుసగా నిర్వహిచారు. పట్టణంలో ఆదివారం, సాయంత్రం నియోజకవర్గంలోని క్లస్టర్, కో క్లస్టర్, యూనిట్ ఇన్చార్జులు వారి కుటుంబ సభ్యులతో మరియు సోమవారం ఉదయం మండలాల కన్వీనర్లు, జనరల్ సెక్రటరీలు, సింగిల్ విండో అధ్యక్షులు, మున్సిపల్ ఛైర్మన్,కౌన్సిలర్లు, వివిధ ఛైర్మన్లు మరియు డైరెక్టర్లతోపాటు వారికుటుంబ సభ్యులతోపాటు మధ్యాహ్నం నియోజకవర్గ వ్యాప్తంగాఉన్న ఐటీడీపీకార్యకర్తలతోను ఆత్మీయ సమావేశం నిర్వహించారు. వారితోకలిసి భోజనంచేసి వారితో కాసేపు సరదాగా ఎమ్మెల్యేరాజు ముచ్చటించారు. అనంతరం ఎమ్మెల్యేరాజుసతీమణి ఉమాదేవిలతో పాటు మహిళ కౌన్సిలర్లు, కన్వీనర్లు తదితరులతోపాటు ఎమ్మెల్యే కుటుంబసభ్యులు వారితో కాసేపుముచ్చటించారు. అనంతరం టీడీపీ క్యాంపుకార్యాలయంలో ఎం.ఎస్.రాజు సతీసమేతంగా టీడీపీ కుటుంబ సభ్యులను ఆత్మీయంగా పలకరించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మహిళలకు చీరసారె పెట్టి ఒక అన్నలా వారిని ఎం.ఎస్.రాజు గౌరవించి వారిని ఆశీర్వదించారు.నియోజకవర్గంలోనే కాదు రాష్ట్రంలో ఎక్కడ జరగని విధంగా తెలుగుదేశంపార్టీ కుటుంబ సభ్యుల ఆత్మీయ కలయికతో మడకశిర పసుపు కుటుంబం లతో వారి సమస్యలను వింటూ సరదాగా వారి సంతోషాలను పంచుకున్నారు . మీకు ఏ కష్టం వచ్చినా నేనున్నానని వారికి భరోసా ఇచ్చారు.

# నారాయణసేవ పేరుతో... గర్భవతులకు పౌష్టికాహారం పంపిణీ

- విజయలక్ష్మి, వెంకటశివారెడ్డి దంపతులచే నెలనెలా అన్నదానం

గోరంట్ల, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో సోమవారం నారాయణసేవ పేరుతో గర్భవతులకు పౌష్టికాహార భోజనాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సత్యసాయి సేవాదళ్ జిల్లా సమన్వయకర్త విజయలక్ష్మి, వెంకటశివారెడ్డి దంపతులు ప్రతి నెలా 9వతేదీ పౌష్టికాహార భోజనం పంపిణీ కార్యక్రమంలో భాగంగా సోమవారం వందలాది మందికి భోజన వసతి కల్పించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఆవరణలో సత్యసాయిబాబా చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం స్థానిక డాక్టర్ల చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల జవులి సంఘం అధ్యక్షులు లక్ష్మినారాయణ, పొగాకు హరి, సుబ్బరాయుడు, వాటర్ ప్లాంట్ ఖలీమ్‌బాష, గాజుల రమేష్, సూరి, విజయలక్ష్మి, రత్నమ్మ, శివమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
పెనుకొండ, PRI డివిజన్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌లో MPLADS, PMGAY క్రింద అంచనా ధర: రూ.37.00 లక్షలతో 4 పనుల కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారం క్రింద ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి. కాగోరు బిడ్డర్లు టెండర్లను 11.02.2026 నుండి 18.02.2026 వరకు డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. తదుపరి వివరాలు ఇ-మార్కెట్ ప్లేస్ అనగా www.apeprocurement.gov.in వద్ద చూడవచ్చును. ఫోన్: 8919574338. సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, PRI డివిజన్, పెనుకొండ
DIPR.No.19023/CL/Advt/1/1/2022-23, తేది: 09.02.2026

